ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 05 మార్చి, 2026 | పేజీలు : 06

# యువతకు ఉపాధి అవకాశాలు

### మహేంద్ర ట్రాక్టర్స్ జహీరాబాద్‌లో 800పైగా ఉద్యోగాలు పోస్టర్ ఆవిష్కరణ

### ఐటిఐ, డిప్లొమా, ఇంటర్ అభ్యర్థులకు అవకాశం : జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** తెలంగాణ ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్ ఆధ్వర్యంలో మహేంద్ర ట్రాక్టర్స్ జహీరాబాద్‌లో 800 పైగా ఉద్యోగాలు ఉన్నాయి. వీటికి ఐటిఐ డిప్లమా ,ఇంటర్, అభ్యర్థులకు భారీ అవకాశం కలదు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో రాష్ట్ర యువతకు ఉపాధి అశకాశాలను కల్పించేందుకు ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ మహేంద్రా అండ్ మహేంద్రా ట్రాక్టర్స్ భారీస్థాయి నియామకాలు చేపట్టింది. జహీరాబాద్‌లోని తయారీ యూనిట్‌లో మొత్తం 800పైగా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ నియామకాలు ప్రత్యేకంగా ఇంటర్మీడియట్ ఐటీఐ, డిప్లొమా అర్హత కలిగిన అభ్యర్థులకు లభించనున్నాయి. నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ,జిఎం డిఐసి తుల్జానాయక్ మహేంద్ర అండ్ మహేంద్రా ట్రాక్టర్స్ సంస్థ ప్రతినిధులతో కలిసి రిక్రూట్‌మెంట్ 2026 పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామయంతో మరిన్ని ఉద్యోగాలు సృష్టిచేందకు ఈ నియమకాలు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని యువతకు ఇది ఎంతో మంచి అవకాశమని నిరుద్యోగ యువత తప్పక వినియోగించుకోవాలని ఆమె తరువాయి 2లో..

# ఎండలు బాబోయ్.. ఎండలు

### 36 నుండి 40 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత ... పగటి పూట తీవ్ర ఇక్కట్లు... కూలర్లు.. ఎసిలకు సిద్ధం అవుతున్న జనం

**ప్రజా-పక్షం/జనగామ :** మార్చి మాసం వచ్చేసింది. ఎండల తీవ్రత కూడా మొదలైంది. గత వారం రోజుల వరకు చల్లగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఉష్ణోగ్రత 36 డిగ్రీల నుండి 40 డిగ్రీలకు చేరడంతో మద్యాహ్నం వేల జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వ్యవసాయ దారులు ఉదయం పూటను పనులు ముగించుకుంటుండగా ఉపాధి కూలీలు సైతం 7 గంటలకే పనుల్లో నిమగ్నమై 10 గంటలకే ఇంటికి చేరుతున్నారు. పండ్ల రసాల వాడకం మొదలైంది. జూస్ ప్లాంట్ల వద్ద రద్దీ పెరుగుతుంది. రాత్రి వేల ఉష్ణోగ్రతలు ఎక్కువగానే ఉండడంతో ఫ్యాన్లు, కూలర్లు, ఎసిల వాడకం పెరిగింది. ప్రతి ఏటా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎండలు మండి కొడతాయి. మానుకోట, భూపాలపల్లి ప్రాంతాల్లో ఇంకా అధికంగా ఉంటాయి. ఎగువ ప్రాంతంగా చెప్పే జనగామలోనూ ఎండల తీవ్రత ఎక్కువగానే ఉంటుంది. అయితే గత రెండు, మూడు రోజులుగా తరువాయి 2లో






# మృత్యుద్వారం... ఆద్యాగ్రాండ్ బైపాస్.!

### రామాయంపేటలో నిత్యం నెత్తురోడుతున్న రహదారి..

### రోడ్డు మూసివేతకు మోకాలడ్డుతున్నదెవరు..?

### తాజా రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. ఇద్దరికి గాయాలు..

**ప్రజాపక్షం/రామాయంపేట :** అదొక రద్దీగా ఉండే జాతీయ రహదారి.. పక్కనే పట్టణంలోకి వెళ్లేదారి.. కానీ ఆ జంక్షన్ ఇప్పుడు మృత్యువుకు చిరునామాగా మారింది. రామాయంపేట పట్టణ పరిదిలోని జాతీయ రహదారి ఆద్యాగ్రాండ్ హోటల్ సమీపంలో ఉన్న బైపాస్ క్రాసింగ్ అంటేనే రోజుకో ప్రమాదం.. పూటకో గాయం అన్నట్లుగా అక్కడి పరిస్థితి తయారైంది. ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్న స్వార్థపరుల మధ్య సామాన్యుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. మెదక్ జిల్లా రామాయంపేట బైపాస్ ఆద్యాగ్రాండ్ హోటల్ క్రాసింగ్ వద్ద ప్రమాదం జరుగని రోజు లేదంటే అతిశయోక్తికాదు. జాతీయ రహదారిపై వేగంగా వచ్చే వాహనాలు, పట్టణంలోకి ప్రవేశించే వాహనాలు ఒకేసారి క్రాస్ అవుతుండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఎంతో మంది అమాయకులు ఇక్కడ ప్రాణాలు కోల్పోగా మరెంతో మంది క్షతగాత్రులయ్యారు. తాజాగా మంగళవారం రాత్రి జరిగిన ప్రమాదంలోతరువాయి 2లో..

# నాలుగు దశబ్దాలకుపైగా అడవుల్లో..



### మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పసునూరి నరహరి లొంగిపోవాలి

### కుటుంబ సభ్యుల, బంధు మిత్రుల వేడుకోలు

### విద్యార్థి దశలోనే రాడికల్ పార్టిలో చేరి... దళ సభ్యుడి నుంచి కేంద్ర కమిటీ వరకు ఉద్యమ ప్రస్థానం

### నక్క మోహన్, పులి అంజయ్య స్ఫూర్తితో ఉద్యమంలోకి...

### పోలీసుల నిఘా పెరగడంతో అజ్ఞాతంలోకి...

### ఉద్యమంలోనే సహచరితో వివాహం

### తల్లిదండ్రులు మరణించినా కడచూపుకు రాని నేత

**ప్రజాపక్షం/కాజీపేట :** ఉమ్మడి వరంగల్, ప్రస్తుత హన్మకొండ జిల్లా కాజీపేట మండలం సోమిడి గ్రామానికి చెందిన మావోయిస్టు ఉద్యమంలో పనిచేసిన కొందరు ఉద్యమంలో అసువులు బాస్తే, కొందరు అరెస్టై, లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి జీవిస్తున్నారు. కాగా నాలుగు దశబ్దాలకుపైగా తాడిత పీడిత ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేస్తు రాడికల్ విద్యార్థి దశనుంచి కేంద్ర కమిటీ సభ్యునిగా ఎదిగి, జార్ఖండ్ ఈస్ట్ తరువాయి 2లో



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

2

# క్రీడా పాఠశాలల ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలి

## యువతకు ఉపాధి అవకాశాలు

(మొదటిపేజీ తరువాయి)
సూచించారు. ఈ నియామకాలు పూర్తిగా పారదర్శకంగా జరుగుతాయని తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ పోస్టర్‌లో అందించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోగలరు. గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులకు ఈ ప్రక్రియ సులభమే అభ్యర్థులు తమ విద్యార్హతలు వ్యక్తి గత వివరాలను నమోదు చేసిన వెంటనే వారికి ఇంటర్వ్యూకు సంబంధించిన సమాచారం పంపబడుతుంది. ఈ కార్యక్రమంలో కె.మహేంద్ర అండ్ మహేంద్ర సంస్థ యాస్మీన్ హెచ్ఆర్ మేనేజర్ పి.వంశీధర్‌రెడ్డి, అదనపు కార్పోరేట్ రిలేషన్స్ డైరెక్టర్ డిఈఈటి హైదరాబాద్ శివ కృష్ణ, వై ఎస్స్ ఇన్స్టిటెక్, హైదరాబాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలంగాణ క్రీడా పాఠశాలలలో ప్రవేశానికి అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణా క్రీడా పాఠశాల ఆహ్వాన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 202627 సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్ లో 10 బాలురు మరియు 10 బాలికలు చొప్పున 202627 సంవత్సరానికి గాను నాల్గవ (IV) తరగతిలో ప్రవేశానికి ఎంపిక కొరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయము, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో మండల స్థాయి మరియు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు.

## విద్యుత్ సిబ్బందికి సన్మానం

### సబ్ స్టేషన్‌లో లైన్‌మెన్ దివాస్

**ప్రజాపక్షం/నర్సింహులపేట :** నర్సింహులపేట మండలంలోని కొమ్ములవంచ సబ్ స్టేషన్‌లో బుధవారం లైన్‌మెన్ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఏఈ పాండునాయక్ విద్యుత్ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా సంస్థలో పనిచేసే కట్టర్స్ నుండి ఫోర్‌మెన్ వరకు వివిధ హోదాల్లో పనిచేస్తున్న సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి నివాళులర్పించారు.విద్యుత్ శాఖలో గాలి, వాన, వరదల్లో రేయింబవళ్లు పని చేస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించిన సిబ్బందిని మెచ్చుకుని ప్రశంస పత్రాలను అందించారు. లైన్‌మెన్ చలమయ్య, జేఎల్ఎం సుధాకర్, సిబ్బంది అశోక్, శ్రీను, సుధాకర్ పాల్గొన్నారు.



# మృత్యుద్వారం...ఆద్యాగ్రాండ్ బైపాస్.!

(మొదటిపేజీ తరువాయి)
తూప్రాన్ మండలం నర్సంపల్లికి చెందిన ధరావత్ సాయి కుమార్ మృత్యువాత పడగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదకరంగా ఉన్న రోడ్డు దాటాలంటనే భయం గా ఉందని స్థానికులు వాపోతున్నారు.

**పరిష్కారం ఉన్నా ఫలితం శూన్యం..**

ఈమధరణ మృదంగానికి అడ్డుకట్ట వేయాలంటే పట్టణం లోకి నేరుగా వచ్చే ఈ ప్రమాదకరమైన (ఎంట్రీ) రహదారిని మూసివేయడమే ఏకైక మార్గమని పోలీసులు, నేషనల్ హైవే అధికారులు ఎప్పుడో గుర్తించారు. ఈ మేరకు రోడ్డును మూసివేసేందుకు ప్రయత్నాలు కూడా జరిగాయి. కానీ రహదారి మూసివేతకు కొందరు వ్యక్తులు తమ స్వార్థం కోసం అడ్డుపడుతున్నారనే విమర్శలు బలం గా వినిపిస్తున్నాయి. ప్రజల ప్రాణాల కంటే వ్యాపార ప్రయోజనాలే ముఖ్యమా అన్న ప్రశ్నలు ఇప్పుడు రామాయంపేటలో వినిపిస్తున్నాయి. రోడ్డు మూసివేస్తే తమ వ్యాపారాలకు ఇబ్బంది కలుగుతుందనో లేదా చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందనో సాకులు చెబుతూ కొందరు వ్యక్తులు కొందరికి డబ్బులు ఇచ్చి రహదారి మూసివేయొద్దంటూ దర్నాలు చేపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటిని బూచిగా చూపి అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ప్రమాదాలు జరుగుతున్నా.... ప్రాణాలు పోతున్నా వీరి వైఖరి మారకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకెన్ని ప్రాణాలు పోతే సమస్య పరిష్కారం అవుతుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అథారిటీ అధికారులు, జిల్లా యంత్రాంగం దీనిపై సీరియస్‌గా దృష్టి సారించి రాజకీయ ఒత్తిళ్లకు లొంకకుండా, స్వార్థపరుల బెదిరింపులకు బయపడకుండా తక్షణమే ఆ ప్రమాదకరమైన మలుపును మూసివేసి ప్రజల ప్రాణాలను రక్షించాలని, ప్రత్యామ్నాయంగా అండర్‌పాస్ బ్రిడ్జి లేదా మెదక్ రహదారి నుండి ప్రయాణాలు సాగేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. లేదంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# ఎండలు బాబోయ్.. ఎండలు

(మొదటిపేజీ తరువాయి)
ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతుంది. మూడు రోజుల క్రితం వరంగల్, జనగామలో 38 డిగ్రీలు ఉన్న ఉష్ణోగ్రత గురువారం 40డిగ్రీలకు చేరింది. గురువారం మధ్యాహం ఎండ తీవ్రంగా ఉండడంతో పరీక్షలకు వ్రాసి ఇంటికి వెళ్లాల్సిన ఇంటర్మీడియట్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బాస్టాండ్లు, చెట్ల కింద సేద తీరారు. ఇక వృద్ధుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. పట్టణాల్లో వివిధ పనుల కోసం, హాస్పటల్‌కు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**తాగునీటి సమస్య**

వేసవి ప్రారంభం కాగానే బస్టాండ్లతో పాటు ప్రధాన కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఈ ఏడాది ఇంకా ఎక్కడా చలివేంద్రాలు ప్రారంభం కాలేదు. దీనితో బస్సుల ద్వారా ప్రయాణం సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జనగామ బస్టాండ్ నుండి ప్రతి రోజు సుమారు 80 నుండి లక్ష మంది వరకు ప్రయాణం చేస్తారు. ఒక్క చలివేంద్రం కూడా ఏర్పాటు చేయలేదు.



కనీసం పబ్లిక్ నల్లాలు లేవు. చౌరస్తా, రైల్వే స్టేషన్ తదితర ప్రధాన కూడళ్లలో కూడా పబ్లిక్ నల్లాలు లేని పరిస్థితి. దీనితో జనం నీటిని కొనుగోలు చేసి సేవిస్తున్నారు. గతంలో లాగా వాటర్ ప్యాకెట్లు సైతం విక్రయించడం లేదు. 20 రూపాయల లీటర్ వాటర్ బాటిల్ బస్టాండ్లలో 25 నుండి 30 రూపాయలకు విక్రహిస్తున్నారు. డబ్బులు లేని వారు దప్పిక తీర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.

**ఎండల తీవ్రతపై అప్రమత్తత అవసరం**

ఎండలు తీవ్రమవుతున్న నేపధ్యంలో తీవ్రతపై ప్రజల్ని అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదు. గ్రామాల్లో టామ్‌టామ్ చేయించడం, జిల్లా పాలనాధికారులు, పోలీస్‌లు ప్రకటనలు జారీ చేయడం, డాక్టర్ల సలహాలు సూచలు వంటివి జరగాలి. కానీ ఇప్పటికీ ఏవీ జరగడం లేదు. ఎండల తీవ్రత నేపధ్యంలో భూగర్భ జలాలు సైతం పడిపోతున్న పరిస్థితి ఉంది. ఏదీ ఏమైనా ఈ ఏడాది ఎండల తీవ్రత ప్రజలు, మూగజీవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

# నాలుగు దశబ్దాలకుపైగా అడవుల్లో..

(మొదటిపేజీ తరువాయి)
రిజినల్ బ్యూరో టెక్నికల్ డిపార్ట్‌మెంట్ ఇంచార్జ్‌గా కొనసాగుతున్న పసునూరి నరహరి అలియాస్ సంతోష్ ఉద్యమంలో ఉన్నాడు. ఆపరేషన్ కగార్‌లో భాగంగా దాదాపు కేంద్ర కమిటీ మెత్తం ఒక్కొక్కరు తమ తమ సహచరులతో సహ లొంగుబాట పడుతున్నా ఇప్పటి వరకు నరహరి అలియాస్ సంతోష్ మాత్రం ఎలాంటి సమాచారం లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. సమయం మించి పోలేదు అన్నా ! నీవు ఏ పరిస్థితిలో ఉన్నా సరే ప్రభుత్వాలు సానుకులంగా ఉన్నాయి రక్షణగా నిలుస్తున్నాయి .అజ్ఞాతంవీడి మాతో గడపాలంటు కుటుంబ సభ్యులు దీనంగా వేడుకుంటున్నారు.

**కుటుంబ నేపథ్యం ....**

ప్రస్తుత హన్మకొండ జిల్లా కాజీపేట మండలం సోమిడి గ్రామానికి చెందిన పసునూరి సోమనారాయణ,తల్లి నర్సమ్మలకు ఐదుగురు సంతానంలో(కొడుకులు) రెండో కుమారుడైన నరహరి సోమిడి ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు, హైస్కూల్ విద్య ప్రభుత్వ పాఠశాల కాజీపేటలో, ప్రభుత్వ జూనియర్ కాలేజి ఇంటర్మీడియట్, 1980వ సంవత్సరంలో వరంగల్ ములుగురోడ్‌లోని ఎల్‌బి కాలేజీలో డిగ్రీ చదువుతుండగా రాడికల్స్, నక్సల్స్ విధానాలకు ఆకర్శితుడై పూర్తి స్థాయి నక్సలైట్‌గా అజ్ఞాతంలోకి వెళ్లాడు.

**ఉద్యమ ప్రస్థానం...**

పసునూరి నరహరి అలియాస్ సంతోష్ 1980వ సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో నక్క మోహన్, పులి అంజయ్య విప్లవ భావాలను నూరి పోయడంతో ఉద్యమంవైపు ఆకర్షితులయ్యారు. 1982లో ఎల్‌బి కాలేజీలో డిగ్రీ చదువుతునే అడవిబాట పట్టాడు .అనిచివేతకు ఎదురొడ్డి భూస్వాముల దమనకాండను నిలదీసి అణగారిన వర్గాలలో విప్లవ జ్వాలలను రగిలించిన నరహరి రాడికల్ విద్యార్థి దశనుంచి మావోయిస్టు అగ్ర నేతగా ఎదిగారు. కాజీపేట పట్టణంకు కిలో మీటరు దూరంలో ఉన్న సోమిడి గ్రామానికి చెందిన నరహరి రాడికల్ విద్యార్థి, రైతుకూలి సంఘం వైపు ఆకర్శితులై భూస్వాముల దమనకాండను నిలదీసి కూలీ రేట్లు పెంచి భూస్వాముల గుండెల్లో కొరకరాని కొయ్యిగా మారాడు. అజ్ఞాతం లోకి వెళ్లినప్పటినుంచి నేటి వరకు ఇంటి వైపు కన్నెత్తి చూడలేదని, తల్లిదండ్రులు చనిపోయిన కడసూపు చూడాడానికి రాలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

**లొంగుబాటు...**

ప్రభుత్వం మార్చి 31 నాటికి దేశాన్ని మావోయిస్టు రహితంగా చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించి నప్పటి నుంచి మావోయిస్టు కీలక నేతలు తలదాచుకున్న ప్రాంతాలన్నిటిని సాయుధ పోలీసు బలగాలతో కుంబింగ్ ముమ్మురం చేశాయి. నిర్బంధం పెరగడంతో మావోయిస్టు ముఖ్యనేతలు ,సహచరులతో సహ ఇప్పటికే లొంగిపోయారు. కాజీపేట మండల కేంద్రంకు చెందిన కేంద్ర కమిటీలో ఉన్న ఇద్దరిలో ఒకరు సోమిడి గ్రామానికి చెందిన పసనూరి నరహరి అలియాస్ సంతోష్, మరోకరు తరాలపల్లి గ్రామానికి చెందిన ముప్పిడి సాంబయ్య అలియాస్ సుదర్శన్, వికాస్, కాగా ముప్పిడి సాంబయ్య తన 14 మంది సహచరులతోపాటు ఒక జర్నలిస్టు సహయంతో లొంగిపోయారు. ఇక మిగిలింది పసునూరి నరహరి మాత్రమే ఉన్నారు. దింతో నరహరి లొంగిపోవాలంటు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## గండోర్రే గుట్ట నుండి ఆలయానికి నాగులమ్మ రాక



ఎర్రెట్లల గుట్ట నుండి సడాలమ్మను తెచ్చిన పూజారులు

గోదావరి పుణ్య స్నానాలు ఆచరించిన పూజారులు వడ్డెలు

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో నాగులమ్మ జాతర రెండో రోజు బుధవారం నాగులమ్మ సదాలమ్మ రాకతో జాతర ముఖ్య ఘట్టం ప్రారంభమైంది. ఉదయం 11గంటలకు నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో ఆదివాసీ పూజారులు వడ్డెలు సమీపంలో ఉన్న గండోర్రె గుట్ట ప్రాంతంలో సుమారు రెండు గంటలకు పైగా నాగులమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే సమయంలో ఎర్రెట్ల గుట్ట వద్దకు వెళ్ళిన పూజారులు సదాలమ్మ కు పూజలు చేసి నాగులమ్మ ను సదాలమ్మ ను అర్ధి బిడ్డల డోలు వాయిద్యాల నడుమ తీసుకు వొచ్చి లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో నాగులమ్మ కు చెందిన డాలు జెండాలతో ఎదుర్కోలు నిర్వహించారు. అనంతరం రమణక్కపేట సమీపంలో గల గోదావరి నది వద్దకు చేరుకొని పూజారులు ఏడు చెలిమలు తీసి వివిధ రకాల దళాలతో అభిషేకాలు పుణ్యస్నానాలు నిర్వహించారు. అనంతరం నాగులమ్మ ఆలయానికి తీసుకు వొచ్చి గద్దెలపై ప్రతిష్టించారు. రాత్రి 8 గంటలకు చుంచుపల్లి గ్రామం నుండి అమ్మవారికి చెందిన అవిరేణి కుండలను ఆదివాసీ మహిళలు ఆలయానికి సమర్పించారు. ఆలయ ధర్మకర్త మేనేజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి పూజ కార్యక్రమాలను పర్యవేక్షించగా పూజారులు సోడి సత్యం కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క చౌళం భవాని, మడకం సుప్రజ, పోలిశెట్టి స్వరూప, వడ్డెలు కోర్స శ్రీకాంత్, మాయబోయిన శివ, తుర్స చిన్నబ్బాయి కారం రాజేష్, పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి, మడకం రాజేశ్వర్ రావు, చౌళం వెంకటేశ్వర్లు, కొమరం మాధవ రావు, కొమరం పాపారావు పాల్గొన్నారు.

## అభ్యాస్ స్కూల్‌లో ఘనంగా సైన్స్ డే వేడుకలు

**ప్రజాపక్షం/తొర్రూరు :** మండల కేంద్రంలోని అభ్యాస్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి.వి.రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కేతిరెడ్డి సుమలత మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలని సూచించారు. సమాజంలో వస్తున్న ఆధునిక, సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకునే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. భౌతికశాస్త్రవేత్త సి.వి.రామన్ జాతీయ సైన్స్‌డే సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు స్వయంగా తయారుచేసిన సైన్స్ పరికరాలను ప్రదర్శించి వాటి విధానం గురించి వివరించడం జరిగిందన్నారు. ఆధునిక ప్రపంచంలో శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం లేకుండా జీవితాన్ని ఊహించలేమన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన రాకెట్ నమూనా, ట్రాఫిక్ సిగ్నల్స్, పలు సైన్స్ ప్రదర్శనలను ఏర్పాటు చేయగా వాటిని ప్రిన్సిపాల్ సుమలత పరిశీలించి అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన రాకెట్ నమూనా, ఎలక్ట్రికల్ బెల్, ట్రాఫిక్ సిగ్నల్, తదితర ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ శివకుమార్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ బృందం యాకూబ్‌పాషా, సంధ్య, వెన్నెల, రజిత, అఖిల్, కృష్ణప్రసాద్, సంతోష్, అశోక్, చంటి, స్వప్న, మౌనిక, వెంకన్న, మహేందర్, కుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత అభివృద్ధి

ప్రజాపక్షం/జనగామ టౌన్: జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం 2025 సంవత్సరానికి గాను సంత్ కబీర్, జాతీయ చేనేత అవార్డులకు జిల్లాలోని చేనేత కళాకారుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు చౌడేశ్వరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డులు చేనేత కళాకారులకు, చేనేత డిజైనర్లకు, మార్కెటర్లకు వారి నైపుణ్యత అలాగే ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 23వ తేదీలోగా హ్యాండ్‌లూమ్స్. నిక్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## హోళీ సంబురాలు



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హోలీ సంబరాలలో బుధవారం హనుమకొండ అశోక్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ నల్ల స్వరూపారాణి భర్త నల్ల సుధాకర్ హాజరయ్యారు.అలాగే కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కార్యదర్శి రామచంద్ర హాజరై మాట్లాడుతూ హోలీ కుల, మతాలకు అతీతంగా సరదాగా సంబరంగా జరుపుకోవాలని, ఆర్గానిక్ కలర్స్ వాడాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ, కాలనీ సభ్యులుహాజరయ్యారు.

## ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడకు శంకుస్థాపన



ప్రజాపక్ష/భీమదేవరపల్లి : భీమదేవరపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడికి ఈజీఎస్ నిధుల ద్వారా కట్టించేందుకు కోసం బుధవారం నాడు భూమి పూజ నిర్వహించడం జరిగిందని భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపిడిఒ వీరేశం,ఏఈ వినయ్ రెడ్డి, జడ్.పి.హెచ్.ఎస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు సంధ్య, అశోక్ , వెంకటేశ్వర్లు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం పైసలు చెల్లించాలి

ప్రజాపక్షం/కన్నాయిగూడెం : మండల ప్రజలు ఉపాధి హామీ కూలి పని చేసి సంవత్సరం గడుస్తున్న ప్రభుత్వం పైసలు ప్రజలకు చెల్లించడం లేదని ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు కోరం చిరంజీవి గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం నుండి ఉపాధి హామీ పనులు చేస్తున్నామని అయినా పైసలు పడడం లేదని గ్రామాల్లో ప్రజలు వాపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి ఉపాధి హామీ పనికూలీల లబ్ధిదారులకు తమ ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రణాళికాబద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి



ప్రజాపక్షం/వేలేరు : గ్రామాలను గ్రామపంచాయితీ పాలక వర్గం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలని డివిజినల్ పంచాయితీ అధికారి గంగాభవాని అన్నారు. బుధవారం వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న అద్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులకు మార్చి 05 నుండి 08 వ తేదీవ రకు నిర్వహించే శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా డిఎల్‌పిఒ గంగాభవాని, మండలసర్పంచ్‌లు హాజరు కాగా ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి డిల్‌పిఒ గంగాభవాని, ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న, సర్పంచ్ బిల్ల యాదగిరి తదితరులు మాట్లాడారు. దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులతో గ్రామాలలోని పాలకవర్గం ప్రణాళికా బద్దంగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ పాలక వర్గాలు పోటీతత్వంతో ముందడుగు వేసి మీమీ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులను సక్రమంగా ఉపయోగించుకొని కేంద్ర,రాష్ట్ర స్థాయిలో ఆదర్శ గ్రామపురస్కరాలు అందుకోవడానికి ప్రయత్నం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న, డిఎల్‌పిఒ గంగాభవాని, సూరింటెండెంట్ నివేధిత, సర్పంచ్‌లు బిల్ల యాదగిరి, అశోక్, కిరణ్, మనోజ్‌కుమార్, టిఒటిలు రామ్మూర్తి, వేణుమాధవ్, రాజు, సునీల్ మండల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన గోరంటల సుమన్



ప్రజాపక్షం/ఆత్మకూరు : ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన గోరంటల సుమన్ బిజెపి పార్టీలో చేరడం జరిగింది. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో స్వచ్ఛందంగా చేయడం జరిగింది. బీజేపీ రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, ఆర్టిఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఎదులపురం శ్రావణ్, చౌల్లపల్లి గ్రామ సర్పంచ్ మోరె రాజేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు ఇర్సవడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, మండల ఉపాధ్యక్షులు పూజారి రవి, పిసాల సాంబయ్య, మండల కార్యదర్శి వజ్ర రవికుమార్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, వార్డ్ మెంబర్ కుక్కముడి కిరణ్, యాదా కుమార్, బూత్ అధ్యక్షులు వేముల సురేష్ , రమేష్, శ్రీనివాస్, పూజారి కమలాకర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



ప్రజాపక్షం/కమలాపూర్ : కమలాపూర్ మండలం కన్నూరు గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంను గ్రామ సర్పంచ్ పుల్లూరి శోభారాణి శ్రీనివాస రావు, ఉప సర్పంచ్ ఇనుగాల రాజు, వార్డు మెంబర్స్ ప్రారంభించారు. ఉప్పల్ పశువైద్యాధికారి డా. ప్లవన్ మజుందర్ ముఖ్య అతిధిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని, దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని, దూడల పెంపకం, పశుగ్రాసాల సాగు గురించి రైతులకు తెలిపారు. ఈ శిబిరంకు వచ్చిన పాడి పశువులకు పశువైద్యాధికారి డా. ప్లవన్ మజుందర్, మండల పశువైద్యాధికారి డా.ఏ. బాలకృష్ణ, శనిగరం పశువైద్యాధికారి డా. వైద్యం విక్రమ్ లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో 108 పశువులు రాగా 28 ఎదుకు రాగాని 32 దూడలకు నట్టల నివారణ మందులు, 6 గేదెలకు కృత్రిమ గర్భధారణ, 68 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. బాహ్య పరాన్నజీవుల చికిత్సలో భాగంగా స్ప్రే మందు 88 పశువులకు పిచికారీ చేశారు. శిబిరంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ వెంపటి రాజేశ్వర్ రావు, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రులు పి. చక్రపాణి, ఎస్. శ్రీనివాస్, ఎండి. సాధిక్, ఎ. కుమార్, ఇంటాస్ ఫార్మా కంపెనీ ప్రతినిధి శ్రీకర్, గ్రామ పాడి రైతులు పాలొన్నారు.

# ప్లాటినం జూబ్లీ వేడుకలకు ఆహ్వానం



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి సెక్రెటరీ ఎ. పుల్లయ్యని వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా 29 మార్చి 2026 (ఆదివారం) రోజున వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 70 సంవత్సరాల ప్లాటినం జూబ్లీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరుకావాలని కోరుతూ శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు రాష్ట్ర సాంకేతిక విద్యా అభివృద్ధికి ముఖ్య భూమిక వహిస్తున్నాయని, పూర్వ విద్యార్థుల సమ్మేళనం వంటి కార్యక్రమాలు విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నందుకు వరంగల్ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘానికి అభినందనలు తెలిపారు. ఎస్.బి.టి.ఈ.టి సెక్రెటరీని కలిసిన వారిలో సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, నాయకులు ముషం శ్రీనివాస్, తాజుద్దీన్, శ్రీనివాస్ మహేంద్ర, చింతం గిరివర్మ, భూక్యా మధు, పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థిని ఇ.వి. కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం



ప్రజాపక్షం/కెయు క్యాంపస్ : హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సమయ నగర్‌లో నిర్వహించిన 7 రోజుల ప్రత్యేక శిబిరం బుధవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి కేయూ క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మమత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో సమాజ సేవకు అలవాటు పడి తే భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. గ్రామ స్థాయి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. సేవా కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నా రు. ఎన్ఎస్ఎస్ వంటి వేదికలు యువతలో కర్తవ్య భావన పెంపొందిస్తాయని చెప్పారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ శిబిరం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిశుభ్రత, ఆరోగ్య శిబిరం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో 50 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే నాగరాజు జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిమాన నాయకుడికి పుష్పగుచ్ఛాలు, పుస్తకాలు, ప్యాడ్స్ అందించి శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల సందర్భంగా క్యాంపు కార్యాలయం సందడిగా మారి, శుభాకాంక్షలతో నిండిపోయింది.

## మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలి



ప్రజాపక్షం/జనగామ : మాదిగలకు ఒక రాజ్యసభ సీటు కేటాయించాలని ఎమ్మార్పిఎస్ నాయకులు కోరారు. గురువారం ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో డిసిసి ద్వారా ఏఐసిసి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ అందజేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్‌ని కలిసి లేఖ అందజేయడంతో పాటు మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించడం వలన ఆ వర్గాలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, బిసిలకు న్యాయం చేస్తుందని, బిసి డిక్లరేషన్ తీసుకొచ్చి 42 శాతానికి పైగా టిక్కెట్లు కేటాయిస్తున్న చరిత్ర కాంగ్రెస్‌కు ఉందన్నారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన తనకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగిందని, అన్ని వర్గాలకు సమ న్యాయం జరిగేలా చూడాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ లక్ష్యమన్నారు. ఎంఆర్పిఎస్ అందజేసిన లేఖకు తప్పక ఏఐసిసి పంపిస్తామని, రాష్ట్ర పరిశీలకురాలితో స్వయంగా చెబుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు రాగళ్ల ఉపేందర్, రవి, కిషోర్ పాల్గొన్నారు.

# కెజిబివి బోధన, బోధనేతర సిబ్బందికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలి

## డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లావ్యాప్తంగా ఉన్న కెజిబివి పాఠశాలలో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బందికి మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. లింగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో డిటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కెజిబివి సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన లింగారెడ్డి మాట్లాడుతూ కెజిబివిలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది ఉద్యోగాలకు రక్షణ లేకుండా భయం భయంగా చేస్తున్నారని బాధపడ్డారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉంటుంది కానీ వారికి సరిపడే బోధన సిబ్బంది ఉండడం లేదని ఏ ఒక్క పాఠశాలలో వార్డెన్ గాని, కేర్ టేకర్ గాని లేకపోవడం విచారకరమన్నారు. రెగ్యులర్ మహిళా టీచర్లకు సంవత్సరానికి 27 సెలవులు ఉంటే వీరికి 20 మాత్రమే ఇచ్చారని, ప్రతి నెలలో రెండు వాడుకోవాలని పరిమితి విధించారని ఇది సరి అయింది కాదని, 27 సెలవులు ఇస్తూ అవసరం మేరకు వాడుకునే స్వేచ్ఛ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పాఠశాలల్లో నైట్ డ్యూటీ చేసే టీచర్ మరుసటి రోజు విధులు నిర్వహించడం సరి అయింది కాదని, నైట్ డ్యూటీ తర్వాత వెంటనే రిలీవ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరికి వేతనాలు అతి తక్కువగా ఉన్నాయని, ముఖ్యంగా పార్ట్ టైం ఇన్‌స్పెక్టర్‌కు అతి తక్కువగా ఇస్తున్నారని, వెంటనే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం 29 రోజుల సమ్మెకు వేతనాలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ నేటికీ అది అమలులోకి రాలేదని, వెంటనే దానిని అమలులోకి తెచ్చి 29 రోజుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆ సమ్మె సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని లేనట్లయితే డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేస్తామని తెలిపారు. జిల్లాలోని కెజిబివి పాఠశాలల్లో సౌకర్యాల కొరత ఉందని వాటిని వెంటనే సమకూర్చాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా శిబిరానికి సంఘీభావం తెలపడానికి జిల్లా జెఎసి చైర్మన్ బూర్గు రవి టిఎన్‌జిఒస్ అసోసియేట్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు జి.శ్రీనివాస్ రెడ్డి, బి.తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శిలు ఈ వీరేశం, సిహెచ్ ప్రభాకర్, ఇఎస్ వీరన్న, రాష్ట్ర కౌన్సిలర్ టి.సుదర్శనం, ఆయా మండలాల బాధ్యులు మధు రామ్ సింగ్ సురేందర్ తదితరులు తోపాటు జిల్లాలోని 11 కెజిబివిల నుండి సుమారు 90 మంది మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నేడు ఎస్‌టి యువతకు జాబ్ మేళా

## మహిళా సంఘాల ఎపిఎం కిరణ్

**ప్రజాపక్షం/నెక్కొండ :** ఎస్‌టి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటిడిఎ ఏటూరునాగారం ఆధ్వర్యంలో నేడు నర్సంపేటలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు మహిళా సంఘాల మండల అధికారి(ఎపిఎం) కిరణ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 10గంటల నుండి నర్సంపేటలోని గీతాంజలి గార్డెన్(ఆంజనేయ ఫంక్షన్ హాల్ సమీపంలో) ఈ జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. సుమారు 20కు పైగా కంపెనీలు పాల్గొని అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు వివరించారు. మండల పరిధిలోని ఎస్‌టి యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించి రెజ్యూమ్, సర్టిఫికేట్లు, ఆధార్‌కార్డు తదితర పత్రాలతో హాజరు కావాలని సూచించారు. మహిళా సంఘాల సిబ్బంది గ్రామాల వారీగా యువతను చైతన్యపరుస్తూ, జాబ్ మేళాకు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్‌టి యువత ఆర్థికంగా బలపడేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఏపిఎం కిరణ్ పేర్కొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హోలీ



**ప్రజాపక్షం/జనగామ :** ఆర్యవైశ్య సంఘం జనగామ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా హోలీ సంబురాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు డా. గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, మాజీ అధ్యక్షులు మహంకాళి హరిశ్చంద్ర గుప్త, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బిజ్జల నవీన్, ప్రధాన కార్యదర్శి శర్విరాల ఉపేందర్, టౌన్ అధ్యక్షులు అరుగుల శ్రీనివాస్, కార్యదర్శి గట్టు వెంకన్న, రవీందర్, శ్రీనివాస్, రవీందర్, శ్రీనివాస్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకర మలుపుకు మరమ్మతులు



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో ఎస్‌సి కాలనీ వద్ద ప్రమాదకర మూల మలుపుకు మరమ్మతులు చేపట్టిన గ్రామ సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి. మూల మలుపు ప్రమాదకరంగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గ్రామంలోకి స్కూల్ బస్సులు వచ్చి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనితో సమస్యను గ్రామస్థులు గ్రామ సర్పంచి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి మరమ్మతులు జరిపించారు. స్కూలు బస్సులు,తదితర వాహనాల రాకపోకల సౌలభ్యం కొరకు స్పందించి మరమ్మతులు జరిపించిన సర్పంచ్ తీరు పట్ల పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎడెల్లి బక్కిరెడ్డి, చుక్క నరేష్ గౌడ్, మొలుగూరి రవి, బండారి సారయ్య తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీ నరసింహస్వామి జాతర ఆరంభం

## కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన టిపిసిసి సభ్యుడు రంజిత్‌రెడ్డి



**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లాలో ఒకప్పుడు నర్సంపేట నియోజకవర్గ పరిధిలో ఉండి, ప్రస్తుతం శాయంపేట పరకాల నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న కొమ్మాల లక్ష్మీ నరసింహస్వామి జాతరకు ప్రత్యేకమైన చరిత్ర ఉంది. ప్రభ బండ్లు, ట్రాక్టర్లు, జీపులు, ఆటోలు, వ్యాన్లు ఇలా వివిధ వాహనాలను జాగ్రత్తగా వచ్చి ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇక్కడి గీసుకొండ పోలీసులు వాహనాలను బస్సులను దారి మళ్లించారు. భక్తి ఉత్సాహం, రాజకీయ ఆవేశం..అలా కలిసిన ఈ మహా జాతర హోలీ పౌర్ణమి నాడు ప్రారంభమవడం సంప్రదాయంగా కొనసాగుతుంది. గతంలో నర్సంపేట ఎమ్మెల్యేగా ఉన్న మద్దికాయల ఓంకార్ హయాంలో జాతర ప్రభల సందర్భంగా పార్టీల వారీగా భారీ ప్రభలు కట్టి, బల ప్రదర్శనలు నిర్వహించేవారు. ఆ ఉత్సాహం కొన్ని సార్లు రాజకీయ ఆవేశంగా మారి చిన్న పాటి గొడవలకు దారి తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయినప్పటికి, ఈ జాతర ప్రాంతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచింది. ఈ ఏడాది హోలీ పౌర్ణమి సందర్భంగా నెక్కొండ మండలం ముదిగొండలో ప్రభ బండికి కొబ్బరికాయ కొట్టిన టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి జాతర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమ్మాల లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖ శాంతులు కలగాలని కోరుకున్నారు. భక్తి భావనతో పాటు ప్రజాసేవా సంకల్పం మరింత బలపడాలని, జాతర శాంతియుతంగా, సాంప్రదాయబద్ధంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కొణిజేటి బిక్షపతి, నీ కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, ముదిగొండ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండలంలోని సాగరం గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా రూ.10లక్షలతో నిర్మించనున్న గ్రామైక్య మహిళా సంఘ భవన నిర్మాణానికి సర్పంచ్ తాటికాయల మమత చేతన్ భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భవనం ద్వారా గ్రామంలోని మహిళలు ఒకే చోట చేరి తమ సమస్యలను చర్చించుకుని పరిష్కారం పొందేందుకు వేదికగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కత్తుల సుమన్, సిసి పరుశరాములు, గ్రామశాఖ అద్యక్షుడు రాజు, వివో మేఘన, సాధన, నర్సమ్మ, రాధిక, అరుణ, సైదమ్మ, వీవోఏలు సుజాత, అనిత, సీసీ పరుశరాం, వార్డు మెంబర్స్, గ్రామశాఖ అద్యక్షులు, మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమానురాగాలకు ప్రతీక హోలీ



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** ప్రతి ఏటా ఫాల్గుణ మాసంలో దేశ వ్యాప్తంగా జరిగే హోలీ ఉత్సవాలు ధనిక పేద తారతమ్యం లేకుండా ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకుంటారని పలువురు ఆర్యవైశ్య సంఘం నేతలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం బుధవారం హోలీ వేడుకలు ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హోలీ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచికి జరిగిన విజయానికి గుర్తుగా అదేవిధంగా వసంతోత్సవం ఆగమనానికి స్వాగతం పలికే హోలీని చిన్నా పెద్దలు సంబురంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నేతలు అంచూరి యుగంధర్, దాంశెట్టి సోమేశ్వర్, ఇమ్మడి అశోక్, గందె సోమన్న, బోనగిరి శ్రవణ్‌కుమార్, బజ్జూరి సుధీర్, హరిశంకర్, బజ్జూరి సంతోష్, రేవూరి శ్రీనివాస్, పట్టూరి శ్రీధర్, వెంకన్న, బజ్జూరి రమేష్, అంచూరి శీను, బజ్జూరి సతీష్, పట్టూరు వేణు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మండలకేంద్రంలోని జామ మసీద్ కమిటీ ఆధ్వర్యంలో చార్టర్డ్ అకౌంటెంట్ సాయి గిరిధర్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలకేంద్రానికి చెం దిన ఠాకూర్ కేసర్ సింగ్ చిరు ఉద్యోగం చేసుకుంటూ తన కుమారుడు సాయి గిరిధర్‌ను ఉన్నత విద్యనందించడం అభినందనీయమని అన్నారు.తల్లిదండ్రి ఆశయాలు, కష్టాన్ని పిల్లలు నెరవేర్చడం గొప్ప విషయమని గ్రామంలోని ప్రతీ విద్యార్థి సాయి గిరిధర్‌తో పాటు ఉ న్నత విద్యనభ్యసించిన వారిని ఆదర్శంగా తీసుకుని ఎదగాలని అ న్నారు.ఈ కార్యక్రమంలో జామ మస్జిద్ కార్యద ర్శి మి న్హాజ్ బేగ్, కోశాధికారి మాజిద్, మత పెద్దలు ఇర్షాద్ అ హ్మద్, గయాస్ ఖాన్, షాహినుల్లా ఖాన్, సజ్జా ద్, షెంషాద్ తో పాటు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం

**ప్రజాపక్షం/కాటారం :** కాటారం డివిజన్ ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో నేడు వాహనాల వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బాదావత్ కిష్టయ్య బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను వేలం వేస్తున్నట్లు వేలంలో పాల్గొను వారు 50 శాతం సొమ్మును చెల్లించి పాల్గొనాలని తెలిపారు.వాహనాలు పొందువారు మిగిలిన 50 శాతం చెల్లించి వాహనాలు పొందాలని,వేలంలో వాహనాలు తీసుకున్న వారు జిఎస్టీ కూడా చెల్లించాలని తెలిపారు,తుక్కు వాహనాలను కట్ చేసి తీసుకోవాలని తెలిపారు.ఉదయం 11 గంటలకు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్‌అధికారి వారి ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# లైన్‌మెన్‌లకు ప్రశంసా పత్రం

**ప్రజాపక్షం/వాజేడు :** వాజేడు మండల కేంద్రం లోని సబ్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం నందు బుధవారం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు రైతులకు అందుబాటులో ఉండి 24 గంటలు విద్యుత్తును అందించడంతో వారి యొక్క సేవలను గుర్తింపుగా లైన్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ లైన్మెన్, హన్మాండ్ వర్కర్స్, బ్రేక్ డౌన్ టీమ్‌కు సన్మానంతో పాటు లైన్మెన్ దివాస్ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఏ ఈ అర్షద్ అహ్మద్, సబ్ ఇంజనీర్ నగేష్, ఎల్‌ఐ వెంకటేశ్వర్లు, యాకుబ్ పాషా, ఏయల్ మ్ రమేష్, వంశీ, రాజేందర్, కిరణ్, సురేష్ బాబు, రాజబాబు, కొండలు, మోహన్ రావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఇఒకు స్వాగతం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నిజాంపేట మండల ఎంఇఒ శ్రీనివాస్ రెడ్డి కి నిజాంపేట మండలం లోని ఉపాధ్యాయ సంఘాలు ఎస్టియూ, టిఆర్టిఎఫ్, టిపియూఎస్, టిపిటిఎఫ్, టిపిటియూ, ఎస్‌జిటియూల సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శాలవాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జన గణన శిక్షణకు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి

**ప్రజాపక్షం/ మెదక్ :** జిల్లా కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను బుధవారం జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి రేపటి నుండి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ నందు కొనసాగే జన గణన శిక్షణకు హాజరై జిల్లాలో రాబోయే వేసవి లో మొదటి దశ లో జరిగే ఇండ్ల గణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

# హోలీ వేడుకలో నీలం మధు



**ప్రజాపక్షం /పటాన్ చెరు :** పటాన్‌చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని చిట్కుల్ గ్రామంలో పెద్ద ఎత్తున హోలీ చిన్న పెద్ద తేడా లేకుండా సంతోషంగా రంగులు చల్లుకుంటూ జరుపుకునే వేడుక హోలీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మధు ముదిరాజ్ అన్నారు. బుదవారం హోలీ పండుగ సందర్భంగా ఆయన ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి చిట్కుల్ లోని క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, ప్రజలతో కలిసి హోలీ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివుని తపస్సును భంగపరిచినందుకు కామదేవుడిని శివుడు తన త్రినేత్రంతో బూడిద చేస్తాడు. ఆ తర్వాత కామదేవుని భార్య రతిదేవి కోరిక మేరకు శివుడు కామదేవుడిని బ్రతికిస్తాడు. ఈ సంఘటనను గుర్తు చేస్తూ దేశ వ్యాప్తంగా హోలీ జరుపుకుంటారని ఆయన తెలిపారు.

# హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం /పటాన్ చెరు :** హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి కార్యకర్తలతో , నాయకులతో ఆనందోత్సవాల మధ్య సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. బీరం గూడకు చెందిన కుమవత్ మార్వాడి సమాజం ఆద్వర్యంలోని బృందం ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలసి తమ సాంప్రదాయ పద్దతిలో హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ హోలీ పండుగ మనందరి జీవితాలలో ఐక్యత ,ప్రేమ ,ఆనందం , నింపాలన్నారు. నియోజకవర్గ ప్రజలందరికి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రుణాల లక్ష్య సాధనలో బ్యాంకులు మరింత కృషి

## కలెక్టర్ కె.హైమావతి

**ప్రజాపక్షం/సిద్దిపేట :** ప్రియారిటీ సెక్టార్‌లో రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అందుకు సకాలంలో రుణాలు అందించేలా కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐడివోసి సమావేశ మందిరంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కన్సల్టెటివ్ కమిటీ (డిసిసి),జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డిఎల్‌ఆర్‌సి) సమావేశం 2025–26 ఆర్థిక సంవత్సరం త్రైమాసిక ప్రగతిపై జరిగిన సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ప్రియారిటీ సెక్టార్‌లో రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు.సరైన ప్రోత్సహం లేక వ్యవసాయం వైపు దృష్టి సారించే సంఖ్య తగ్గిపోతుందని దేశానికి అప్పం పెట్టే రైతుల కోసం వ్యవసాయ రునాలు లక్ష్య సాధనలో బ్యాంకులు మరింత కృషి చేయాలని సూచించారు.రాబోచే రబీ సజన్ దృష్యా ప్రత్యేక రుణ మేళాలు క్యాంపులు నిర్వహించి సకాలంలో రుణాలు అందించేలా కార్యచరణ ప్రణాళిక సిద్దం చేసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా మహిళా రైతులకు రుణాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.మహిళా సంఘాలు పిఎం ఎఫ్‌ఎంఈ, పిఎం ఈజీపి, ఎంఎస్‌ఎంఈ తదితర పథకాల లక్ష్యాలను సమర్థవంతంగా సాధించాలని, పిఎం కిసాన్ పథకంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాని 5 మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 775 స్వయం సహయక సంఘాలకు బ్యాంకు లింకేజీల పురోగతి సాధించేవరకు బ్యాంకులు ప్రణాళికబద్దంగా చర్యలు చేపట్టాలని సూచించారు.యూనిట్ గ్రౌండింగ్ లక్ష్యాలను చేరుకునేలా సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్డీఎం హరిబాబు,డిఆర్డీవో జయదేవ్ ఆర్య,యూబిఐ,ఆర్‌హెచ్‌బి శ్రీనివాస్,రిజర్వ్ బ్యాంక్ ఏజిఎం/ఎల్డీవో ఎం.జడ్ రెహమాన్,నాబార్డ్ డిడెం నిఖిల్,ఏపిజివిబిఆర్ఎం విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# టి.లింగంపల్లి ప్రాథశాలకు కలర్ ప్రింటర్ విరాళం



**ప్రజాపక్షం/రేగోడు :** రేగోడు మండల కేంద్రంలో టి.లింగంపల్లి ప్రభుత్వం పాఠశాలలకు కలర్ ప్రింటర్ మాజీ సర్పంచ్ దొండి రావు తనయుడు వైశాలి గోవింద్ రావు సంతోష్ రావు పాఠశాలకు అందిజేశారు ఈ సందర్బంగా గోవింద్ రావు మాట్లాడుతు ప్రభ్వు పాఠశాలలో నాణ్యమైన విద్యను బోదించాలని అన్నారు ప్రభ్వుత్వ పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థులకు నేర్పియాలని అన్నారు విద్యావంతులను చదువుకునే వారిని ప్రోత్సాహం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో శివాజీ రావు, జైపాల్, దావీద్, శాంసుందర్, లింగప్ప, చంద్రయ్య, దత్తురావు, తదితరులు పాల్గొన్నారు

# సిద్దిపేటలో ఘనంగా హోలీ సంబురాలు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో బుధవారం హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండుగను పురస్కరించుకొని ఉదయం నుండి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో చిన్న, పెద్ద అందరు కలసిపోయి రంగులు చల్లుకుంటు ఆనందోత్సవాల మధ్య హోలీ వేడుకలను జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని లాల్ కమాన్,పారుపల్లి వీధి. మార్కేండేయ ఆలయం. భారత్‌నగర్,మోహినిపురా.స గణేశ్‌నగర్, ముస్తామాద్ చౌరస్తా, ప్రశాంత్‌నగర్,కోటి లింగేశ్వరాలయం, కాళ్లకుంట కాలనీ ప్రాంతాలో హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మార్కేండేయ ఆలయం వద్ద ఉట్టి కొట్టుడు మహోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై,మరోకరు పరస్పరం రంగులు చల్లుకుంటూ ఉత్సాహాభరితంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు. సిద్దిపేట పురపాలక సంఘం చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు దంపతులు హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. భారత్‌నగర్‌లో తన నివాసం వద్ద మున్సిపల్ కౌన్సిలర్లు, యువకులతో కలసి రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు. వివిధ యువజన సంఘాల వారు హోలీ పర్వదిన వేడుకల్లో రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, నాగరాజురెడ్డి, మల్లికార్జున్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# హోలీ వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం /పటాన్ చెరు :** రంగుల పండుగ అయిన హోలీ సందర్భంగా పటాన్చెరు పట్టణం లోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన హోలీ ఉత్సవాలలో బిఆర్ఎస్ నాయకుడు మాద్రి వృథ్విరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక యువకులు ,మిత్రులు, అభిమానులతో కలిసి రంగులు చల్లుకుంటూ హోలీ పండుగను జరుపుకున్నారు హోలీ పండుగ మనుషుల మధ్య ప్రేమ , ఐక్యత ఆనందాన్ని పెంచే పండుగ అని ఈ సందర్భంగా మాద్రి వృథ్విరాజ్ పేర్కొన్నారు. పటాన్చెరు ప్రాంత ప్రజలు అందరూ సంతోషకంగా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ నాయకులు, యువకులు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని హోలీ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. రంగుల మధ్య స్నేహబావంతో పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పాల్గొన వారు తెలిపారు. రంగుల పండుగ, హోలీ అందరికి సంతోషం, శాంతి, ఐక్యత తీసుకురావాలని కోరుకుంటూ హ్యాపీ హోలీ, హ్యాపి హోలీ అంటూ నినాదాలు చేసారు.

# సిసిరోడ్డు పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి గ్రామంలో బుధవారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ చింతల విజయ వెంకటరాంరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహాయంతో ఈన్‌ఆర్‌ఈజీఎస్ కింద మం జూరు అయిన నిధులతో గ్రామంలో సిసిరోడ్లను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొల్లారం కుమార్‌ముదిరాజ్, కార్యదర్శి రాధిక, వార్డు సభ్యులు సంతోష్ ముదిరాజ్, గుండు అంజమ్మ, వెంకటేష్, గుండు వేణుగోపాల్, సార శంకర్‌లాల్, గొల్ల నాగమణియాదగిరి, గొల్ల కవితరమేష్, చింతల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వెటర్నరీ డాక్టర్ సమయానికి రావడం లేదని రైతుల నిరసన



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రం లోని ప్రభుత్వ పశువుల ఆసుపత్రిలో వైద్యుడు సమయానికి రావడం లేదని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పశువులకు వ్యాధి సోకుతున్నాయని ఆస్పత్రికి వస్తే వైద్యుడు సమయపాలన పాటించడం లేదని వైద్యుని నిర్లక్ష్యంతో అనేక పశువులు మృతి చెందాయని ఆందోళన చెందారు. వెంటనే ఈ వైద్యుని బదిలీ చేయాలని నిరసన తెలిపారు. జిల్లా వెటర్నరీ ఏడి కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా ఆయన వాట్సాప్ లో ఫిర్యాదు పంపియండి వెటర్నరీ వైద్యుని పై చర్య తీసుకుంటారని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించాడు. పశువుల వైద్యుని పై చర్యలు తీసుకోవాలని రైతులు వెటర్నరీ ఏడి కి ఫోన్ వాట్స్ ద్వారా ఫిర్యాదు పంపించారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, యాదగిరి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఆరవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

## ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి

**ప్రజాపక్షం/ మెదక్ :** ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర బోటనీ II, పొలిటికల్ సైన్స్ II, మ్యాథ్స్ II ఎ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 5017 మంది విద్యార్థులకుగాను 4932 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. జిల్లాలో ఆరవ రోజు హాజరు శాతం 98.21 నమోదైంది. ఈ సంవత్సరం ఐదు నిమిషాలు నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికొ పరీక్షా కేంద్రాల కు చేరుకున్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలను జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్య వేక్షించారని మాధవి తెలిపారు.

# బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** గతంలో తమ గ్రామానికి కామారెడ్డి నుండి సికింద్రాబాద్ వరకు బస్సు సౌకర్యం ఉండేదని మళ్లీ ఇదే రూట్లో బస్సు సౌకర్యం కల్పించాలని సికింద్రాబాద్ పీకేట్ డి ఎం కు వినతి పత్రాన్ని సమర్పించారు. నిజాంపేట మండలం రాంపూర్ గ్రామ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎంపీ రఘునాధన్ రావుకు విన్నవించగా సానుకూలంగా స్పందించిన ఎంపీ ఆర్టీసీ ఎండితో ఫోన్ ద్వారా మాట్లాడి బస్సు సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు.

# నారాయణ గుట్ట లక్కీ డ్రా విజేతలు



ప్రజాపక్షం/లోకేశ్వరం : భాగాపూర్ శివరం లో గల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో నిర్వహించిన లక్కీ డ్రా నిర్వహించడం జరిగింది.గెలిచిన విజేతలు గడ్చందా గ్రామానికి చెందిన పట్టికాడి చిన్న ముత్తన్నకి స్కూటీ రావడం జరిగింది,అలాగే యానం అద్విక్ బాగాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తికి స్కూటీ రావడం జరిగింది.అలాగే బిలోలి గ్రామానికి చెందిన నరేష్ కి 4కె ఎల్ఈడీ టీవీ ఆండ్రాయిడ్ టీవీ రావడం జరిగింది.మిగతా వారికి గ్రైండర్లు కుక్కర్లు,ఫ్యాన్లు,హెల్మెట్లో వాచ్లు,వివిధ రకాల బహుమతులు గెలుచుకోవడం జరిగింది.ఫేస్బుక్ లైఫ్ ద్వారా వీడియో తీసి మరి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.ఆలయ అర్చకుడు నరసింహ స్వామి,సర్పంచ్ శ్రీవేద ప్రణీత్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,కృష్ణారెడ్డి,భూత గంగాధర్ ప్రణీత్ రెడ్డి బాగాపూర్ భాగాపూర్ గ్రామస్థులు మన్మద్ రాజుర గ్రామస్థులు లక్కీ డ్రా పాల్గొన్నారు.లక్కీ డ్రా కార్యక్రమం సహకరించిన వారికి ఆ లక్ష్మీనారాయణ ఆశీస్సులు ఉండాలని ఆలయ అర్చకుడు నరసింహస్వామి వేద ఆశీర్వాచనం చేశారు.

# ఇంటి వద్దకే భద్రాద్రి రాములోరి తలంబ్రాలు

ప్రజాపక్షం/నిర్మల్ : శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ తలంబ్రాలను నేరుగా భక్తుల ఇంటి వద్దకే చేరవేసేందుకు ఆర్టీసీ వినూత్న చర్యలు చేపట్టింది.భద్రాద్రి వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రత్యేక కౌంటర్ను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ కే.పండరి తెలిపారు.దీనికి సంబంధించిన పోస్టర్ను ఆయన బుధవారం విడుదల చేశారు.భక్తులు ఈ నెల 31వ తేదీ లోపు బస్టాండ్లోని ప్రత్యేక కౌంటర్లో 151 రూపాయలు చెల్లించి ముందస్తుగా బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు.ఇలా బుక్ చేసుకున్న వారికి శ్రీ సీతారాముల కల్యాణం అనంతరం లాజిస్టిక్ సేవల ద్వారా తలంబ్రాలను నేరుగా వారి ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందని వివరించారు.భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# లైన్ మెన్ దివస్ విద్యుత్ సిబ్బందికి సన్మానం

ప్రజాపక్షం/నిర్మల్ : లైన్ మెన్ దివస్ సందర్భాన్ని పురస్కరించుకుని నిర్మల్ టౌన్ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ సిబ్బందిని ఘనంగా సత్కరించారు.నిర్మల్ టౌన్ 1,టౌన్2,టౌన్ 3,సోన్ సెక్షన్ల పరిధిలో విధులు నిర్వహిస్తున్న లైన్ మెన్లను,ఇతర సిబ్బందిని అధికారులు ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి,వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.నిరంతరం ప్రజలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంలో లైన్ మెన్లు ప్రాణాలకు తెగించి చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.ఎండ,వాన అని చూడకుండా క్షేత్రస్థాయిలో వారు పడే శ్రమను గుర్తు చేసుకున్నారు.

# ఉగాది నంది పురస్కారాల్లో తండ్రీకూతుళ్ల ప్రభంజనం

'ప్రేమతో నాన్న'' చిత్రానికి అవార్డుల పంట..



ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్ : కుటుంబ విలువలు,భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ,జీవితంలోని కష్టసుఖాల నేపథ్యంలో నిర్మించిన ''ప్రేమతో నాన్న'' లఘు చిత్రం ఉగాది నంది పురస్కారాల్లో సత్తా చాటింది .హైదరాబాద్లోని బిర్లా ఆడిటోరియంలో ఆదివారం మెగా ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ చిత్రానికి గాను డాక్టర్ సుహాసిని,డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఉత్తమ నటి,నటులుగా నంది పురస్కారాలను అందుకున్నారు.ఈ సందర్భంగా ఈ లఘు చిత్రాన్ని ఉత్తమ చిత్రంగా కూడా ఎంపిక చేశారు.గతంలో ఈ చిత్ర మొదటి భాగానికి కూడా ఉత్తమ పురస్కారాలు లభించిన నేపథ్యంలో,తాజాగా రెండో భాగానికి కూడా అవార్డులు రావడం విశేషం.ముఖ్యంగా తండ్రి డాక్టర్ వేణుగోపాలకృష్ణ,ఆయన కుమార్తె డాక్టర్ సుహాసిని ఇద్దరూ వైద్య వృత్తిలో ఉంటూనే కళారంగంపై మక్కువతో విశిష్ట సేవలు అందించడం గొప్ప విషయమని నిర్వాహకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో చైర్మన్,ప్రముఖ పారిశ్రామికవేత్త,మాజీ శాసనసభ్యులు అంబికా కృష్ణతో పాటు మాజీ కేంద్ర మంత్రివర్యులు,సీనియర్ నాయకులు,నిర్మల్ మాజీ శాసన సభ్యులు డాక్టర్ వేణుగోపాలకృష్ణ చారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వీరితో పాటు టీవీ,సినీ కళాకారులు అల్లం అనిల్,శిరీష రెడ్డి,రుద్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొని విజేతలకు నంది పురస్కారాలను అందజేసి అభినందనలు తెలియజేశారు.వృత్తిపరమైన బాధ్యతలు నిర్వహిస్తూనే సాంస్కృతిక విలువలతో కూడిన చిత్రాన్ని నిర్మించి,పురస్కారాలు అందుకోవడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేశారు.

# నిర్మల్ జిల్లాలో ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

174 మంది గైర్హాజరు :డిఐఇఒ పరుశురామ్

ప్రజాపక్షం/నిర్మల్ : జిల్లా లో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి(డిఐఈఓ)పరుశురామ్ ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 4,2026న జరిగిన ఈ పరీక్షల్లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గణితం(పేపర్ 2ఏ),వృక్షశాస్త్రం(బోటనీ), పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షలు నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షల కోసం మొత్తం 6,227 మంది విద్యార్థులు కేటాయించబడగా,వారిలో 6,053 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఆయన వివరించారు.వివిధ కారణాల వల్ల 174 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణలో ఎక్కడా ఎటువంటి అక్రమాలు చోటుచేసుకోలేదని,నిబంధనల ప్రకారం పరీక్షలు పారదర్శకంగా జరిగాయని ఆయన స్పష్టం చేశారు.పరీక్షల తీరును పర్యవేక్షించేందుకు డి.ఐ.ఈ.ఓ పరుశురామ్ పలు పరీక్షా కేంద్రాలను స్వయంగా సందర్శించారు.లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల,ముధోల్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల,ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆయన తనిఖీ చేశారు.కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి,పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/బోధన్: వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని బోధన్ మండల ప్రత్యేక అధికారి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగిల్ ఫేజ్ మోటార్ల వద్ద మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం, ఓహెచ్ఎస్ఆర్ లను సులభంగా శుభ్రం చేయడానికి నిచ్చెన సమస్యలు, టాప్ స్లాబ్ సమస్యలను మరమ్మతు చేయడం, విద్య పారిశుద్ధ్యాన్ని నిర్ధారించడం, రెసిడెన్షియల్ పాఠశాలలో దోమ తెరలను ఏర్పాటు చేయడం వంటి దోమల నిరోధక చర్యలు, పాఠశాలలో కొత్తగా మంజూరు చేయబడిన మరుగుదొడ్ల నిర్మాణాన్ని సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని సమీక్షించారు. మన ఇసుక వాహనామ్ యాప్ ద్వారా ఇసుక కొరతను పరిష్కరించడం, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద కార్మిక ఓటింగ్ను సమీక్షించారు. వేసవిలో పారిశుద్ధ్యం, పన్ను వసూలు, యూరియా సమస్య ఉంటే పరిష్కరించాలని, నీటి సరఫరా సమస్యలను పరిష్కరించాలని ప్రత్యేక అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీఓ, ఐసిడిఎస్, ఐకెపి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 59 మంది విద్యార్థులకు బుధవారం పూర్వ విద్యార్థులైన 198990 బ్యాచ్ ఆధ్వర్యంలో పరీక్ష కిట్లు పంపిణీ చేశారు. సుమారు రూ. 10 వేల విలువైన ఈ కిట్ల లో ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు తదితర అవసరమైన సామగ్రి ఉన్నాయి. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గ్రామ సర్పంచ్ సిలిందర్ లింగం, అనురాధ, వాణి, హన్మాండ్లు, సాయిరాం, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయ బృందం హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా ఇంపాక్ట్ ట్రైనర్ లంక దాస్ శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్

ప్రజాపక్షం/బోధన్: బోధన్ పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ సర్వయ్య తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్ష జరుగుతున్న సందర్భంగా పరీక్షలలో మాస్ కాఫీయింగ్ కు తావు లేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు, డిపార్ట్మెంటల్ ధికారులకు సూచించారు. బోధన్ డివిజన్ పరిధిలో 12 పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం 3619 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 3517 మంది విద్యార్థులు హాజరయ్యారని 102 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర్ అయినట్లు ఇంటర్మీడియట్ విద్యాధికారి రవి కుమార్ తెలిపారు.

## రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో శుక్రవారం నుండి వారం రోజులపాటు సంబరాలు జరుగనున్నాయని గౌడ సంఘం సభ్యులు తెలిపారు. శుక్రవారం రేణుక గుడి దగ్గర పందిరి వేసి సాయంత్రం అమ్మవారి ఊరేగింపు ఉంటుందని, యజ్ఞం, విగ్రహ ప్రతిష్టాపన, అన్నదానం ఉంటుందని సంఘం సభ్యులు తెలిపారు. ఈనెల 10న బోనాలు తీస్తారని, అదేరోజు కళ్యాణోత్సవం జరుగుతుందని, రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ తెలిపింది.

# కేంద్ర భద్రతా దళాల్లో పోనకల్ సోదరీమణులు



ప్రజాపక్షం / జన్నారం : కేంద్ర ప్రభుత్వ భద్రతా దళాల్లో ఉద్యోగాలు సాధించి జన్నారం మండలం పోనకల్ గ్రామానికి చెందిన ఇద్దరు సోదరీమణులు గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. గాంధీనగర్కు చెందిన బొమ్మిడి సుజాత, రాజేందర్ దంపతుల కుమార్తెలు శ్రావ్యరాణి, ప్రవళికలు శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరారు. శ్రావ్యరాణి కేంద్ర పారిశ్రామిక భద్రతా దళంలో శిక్షణ ముగించుకుని జమ్మూ కాశ్మీర్లో బాధ్యతలు స్వీకరించగా, ప్రవళిక ఐటిబిపిలో శిక్షణ పూర్తి చేసి ఢిల్లీలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఉద్యోగాల్లో చేరిన అనంతరం విశ్రాంతి నిమిత్తం స్వగ్రామానికి వచ్చిన సోదరీమణులకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. దేశ భద్రతా దళాల్లో తమ గ్రామ యువతులు సేవలు అందించడం గర్వంగా ఉందని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హరిత అతిథి గృహం సిబ్బంది వీరేందర్, యువ మహేంద్ర సంఘం అధ్యక్షులు సంద కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలువేరి సుధీర్ కుమార్, గౌరవాధ్యక్షులు పర్ల శంకర్, పోతు సురేష్ పాల్గొన్నారు.

# మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా వెంకటాచారి



ప్రజాపక్షం / రెబ్బెన : కొమరం భీం జిల్లా రెబ్బెన మండల సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా గంగాపూర్ గ్రామ సర్పంచ్ వోల్వోజి వెంకటాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సర్పంచుల సమావేశంలో 24 మంది సర్పంచులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా రాజారాం గ్రామ సర్పంచ్ పూదరి లక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులందరూ ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు.అనంతరం నూతన అధ్యక్షుడు వెంకటాచారి మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని పేర్కొన్నారు. గ్రామాల మధ్య సమన్వయం పెంపొందించి పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తామని వివరించారు. ఉపాధ్యక్షురాలు పూదరి లక్ష్మి మాట్లాడుతూ సర్పంచుల ఐక్యతతో మండల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి ఒడిలో రంగుల హోలీ

ప్రజాపక్షం/సారంగాపూర్ : మండల కేంద్రంలో బుధవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్వచ్ఛమైన ప్రకృతి ఒడిలో ప్రకృతి సిద్ధమైన సహజ రంగులతో హోలీని ఘనంగా నిర్వహించారు.మంగళవారం పండితులు సూచించిన చంద్రగ్రహణం ద్వారా పిల్లలు యువకులు హిందూ ధర్మాన్ని పాటించి బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు రాజా రంగులంతో హోలీతో కేరింతలు నృత్యాలు భాజ భజంత్రీలతో ఆడితేలారు.

